నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

ఆదివారం 1 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 1, 2023
KAMAREDDY




రాణంపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

# మాయమాటలకు మోసపోవద్దు..

**బాన్సువాడ** నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసినట్లు సభాపతి పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గానికి వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేశామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల పాలనలో అన్యాయానికి గురైన తెలంగాణ.. తొమ్మిదేండ్ల కేసీఆర్ పాలనలో దేశంలోనే నంబర్‌వన్‌గా నిలిచిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ పార్టీ నేతలు దోచుకున్నారన్న స్పీకర్.. ఇప్పుడు ఎన్నికలు వస్తుండడంతో మళ్లి ఉత్తుత్తి హామీలతో మభ్యపెట్టేందుకు వస్తున్నారని తెలిపారు. ఉచిత హామీల మాయలో పడితే మళ్లీ గోస పడతామన్నారు. అభివృద్ధి కొనసాగాలంటే అక్కడ కేసీఆర్ ఉండాల.. ఇక్కడ (బాన్సువాడ) పోచారం ఉండాలని అన్నారు. శనివారం బాన్సువాడ నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన ఆయన.. 7.82 కోట్ల అభివృద్ధి పనులను ప్రారంభించారు.

– కోటగిరి/రుద్రూర్/ బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 30

- ఇందిరమ్మ ఇండ్ల పేరిట కాంగ్రెస్ దోపిడీ
- కర్ణాటకలో ఇచ్చిన హామీలకే దిక్కులేదు
- తెలంగాణలో మళ్లీ 6 గ్యారంటీలా?
- కొత్త ఎమ్మెల్యే వస్తే అభివృద్ధి శూన్యం
- స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి
- సుంకిని, రాణంపల్లి, రాయకూర్ క్యాంప్, హన్మాజీపేట్ గ్రామాల్లో 7.82 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం

-వివరాలు 8లో..

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- మాచారెడ్డి మండలంలో రూ. 11కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభం

-వివరాలు 8 లో..



**సమైక్య పాలనలో** ఆర్మూర్ పట్టణంలో ఏ కాలనీ చూసినా... ఏవీధిలోకి వెళ్లినా గుంతల రోడ్లు...వెలగని వీధి దీపాలు.. ప్రధాన రోడ్లు సైతం అంధకారం.. అభివృద్ధికి ఆమడదూరంలో ఉండేది. 2007 సంవత్సరానికి ముందు మేజర్ గ్రామ పంచాయతీ నుంచి 23వార్డులతో గ్రేడ్-3 మున్సిపాలిటీగా ఏర్పడింది. అరకొర నిధులతో 2014వరకు ఆర్మూర్ పట్టణంలో జరిగిన అభివృద్ధి అంతంతమాత్రమే. 2014లో స్వరాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి కృషితో ఆర్మూర్ అభివృద్ధికి బాటలు పడ్డాయి.

–ఆర్మూర్,సెప్టెంబర్ 30

# ప్రగతి పథం.. నవనాథపురం

-మధ్యపేజీలో...



ఆర్మూర్ ప్రధాన రహదారిలో విరజిమ్ముతున్న వెలుగులు



# నేడు మహ్మాద్‌నగర్ మండలం ప్రారంభం



ఏర్పాట్లను పరిశీలిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

- హాజరుకానున్న ఎమ్మెల్సీ కవిత
- ఏర్పాట్లను పరిశీలించిన జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు

-వివరాలు 2లో..